


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శుక్రవారం 17 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

## సూర్యాపేట ఆర్యవైశ్య సంఘం పరువును దిగజార్చవద్దు

**-ఆర్యవైశ్య పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలి**

**-అమరవాది లక్ష్మీనారాయణ నువ్వు రూ 7 లక్షలు తీసుకునే సూర్యాపేటకు రావాలి**

భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పదవుల విషయంలో ఒకరిపై ఒకరు సమస్యలు చేసుకుంటూ ఆర్యవైశ్య సంఘం పరువును దిగజార్చ వద్దని సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, కుక్కడపు శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య కౌన్సిల్ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి పోటీ ఉందని రద్దు చేస్తున్నట్లు ప్రకటించి నేడు రాచర్ల కమలాకర్ కు పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్గా రాచర్ల కమలాకర్ ఫ్లెక్సీలలో వేయించుకున్నాడని దీనిపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రమాణ స్వీకారానికి ఇంకా మూడు రోజుల సమయం ఉన్నందున ఆర్యవైశ్య పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ బే షజాలకు పోకుండా అందరిని సమాన దృష్టితో చూడాలని ఎన్నికల్లో తనకు ఓటు వేయని వారిని ప్రశ్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇప్పటికైనా అలాంటి విధానాలు మార్చుకోవాలన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మీలా వంశీ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గత 11 సంవత్సరాలుగా అధ్యక్షుడిగా ఉండి సూర్యాపేట పట్టణ సంఘానికి చేసింది ఏమి లేదన్నారు. ఏదైనా కార్యక్రమం ఉందంటే అధ్యక్ష హోదాలో రావడమే తప్ప పట్టణ ఆర్యవైశ్య పేదలకు బీద విద్యార్థులకు చేసిందేమీ లేదన్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యత్వాల నమోదు రుసుములో 50% పట్టణ సంఘానికి రావాల్సి ఉండగా గత 12 సంవత్సరాలుగా రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉండగా పేద ఆర్యవైశ్య విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కోటి రూపాయలు డిపాజిట్ చేయడం జరిగిందని ప్రత్యేక తెలంగాణ అనంతరం 40 లక్షల రూపాయలు మన వాటా కింద రావడం జరిగిందన్నారు. ఆ డబ్బుల వడ్డీల రూపంలోనే సుమారు 60 లక్షలు వచ్చాయనినేటి వరకు వాటికి లెక్కలు లేవన్నారు. అట్టి నిధుల్లో సుమారు 7 లక్షల రూపాయలు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘానికి రావాలని రేపు ప్రమాణ స్వీకారానికి వచ్చే అమరవాది లక్ష్మీనారాయణ ఆ ఏడు లక్షల రూపాయలు తీసుకొని కార్యక్రమానికి రావాలన్నారు. లేని పక్షంలో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వుప్పలంచు కృష్ణ వంగవీటి రమేష్, కొండ కరుణాకర్, మంచాల శ్రీనివాస్, పల్లెర్ల ప్రసాద్, తవిడిశెట్టి కృష్ణకుమార్, పసుమర్తి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.






## శ్రీ సంతోషి మాత దేవాలయంలో లఘు వారాహి గా పూజలు అందుకున్న వారాహి మాత







భానుపురి/సూర్యాపేట టౌన్

ఆషాడమాసా న్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోష మాత దేవాలయంలో గురు వారం వారాహి నవరాత్రి ఉత్సవాల లో భాగం గా 2 వ రోజు లఘు వారాహి మాత గా శ్రీ వారాహి మాత పూజలు అందు కున్నది.దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వారాహి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు. వారాహిమత గొప్పదనాన్ని భక్తుల వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శ్రీ చక్ర కుంకుమార్చన, పసుపు చామంతి లతో అర్చనను నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాష్ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు బెలిదే అశోక్ దేవర్శెట్టి సోమయ్య , వందనపు వెంకటేశ్వర్లు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం భక్తులు గజ్జి నవీన్, తాళ్లపల్లి సత్యనారాయణ ,ఖమ్మంపాటి రేణుబాబు, నంద్యాల స్వాతి,గజ్జి నవీన్ ,అల్పాహార భక్తులుబోనగిరి ఉషాకిరణ్ లత తదితరులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ రాయుల చంద్రశేఖరన్న ఆశయసాధనకై పోరాడుదాం

భానుపురి/సూర్యాపేట టౌన్

సమాజ మార్పు కోసం చివరి వరకు పోరాడిన విప్లవకారుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖరన్న అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమిటీ నాయకులు రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ చంద్రశేఖరన్న పెదనాన్న రాయల వెంకటనారాయణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, వాళ్ల అన్న కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నూతన విప్లవానికి అంకిత మయ్యారు.చంద్రశేఖరన్న డిగ్రీ చదువుతున్న సందర్భంలో దేశంలో ఎమర్జెన్సీ రావడంతో అజ్ఞాత జీవితంలో పనిచేశారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ అనంతరం ఇల్లందు, మహబూబాబాద్,వరంగల్, హైదరాబాద్తో సహా అనేక ప్రాంతాలలో డివిజన్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీ,రైతు సంఘం జాతీయ నాయకులుగా విప్లవ ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. అతివాద, మితవాద పంథా కి వ్యతిరేకంగా సిద్ధాంత పోరాటం చేశారు.నేడు మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజాపంథానే సరైన మార్గం అని ఎంచుకున్నారు. నమ్మిన సిద్ధాంతం కొరకు చివరి వరకు నిలిచాడ న్నారు.ఆదివాసీలకు అండగా నిలబడి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్అన్న ఆశయాలు సాధించాలన్నారు. చంద్రశేఖర్ అన్న స్ఫూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా,కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



## ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం



భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదా మురళి స్వామి అండలు గోష్టి ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర అమ్మవార్లకు 11 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం దేవాలయం వెలుపల నుంచి శ్రీ జగన్నాథ స్వామి పవిత్ర రథయాత్రను వైభవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నల్లంచక్రవర్తుల మురళీధరచార్యులు, కందిమల్ల శంకర్ , మాశెట్టి విజయ్ కుమార్, గట్ల సోమయ్య, భైరూ విజయ్ కృష్ణ, శ్రీరంగం రాము తో పాటు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

